# దేవుడు ఎల్లప్పుడు తన వాగ్దానాలను నిలుపుకొన్నాడు పాత నిబంధనలోని చారిత్రాత్మక గ్రంథాలు


పిల్లలకు బోధించేవారు **H3b** పాఠం చదివి అధ్యయనం చేయాలి

**1. చారిత్రాత్మక గ్రంథాలలోని వాక్యం బోధించదానికి ప్రార్థనా పూర్వకంగా సిద్ధపడండి :**


**ప్రార్థన :** ప్రభువైన దేవా గత కాలమంతా నీ ప్రజలపట్ల నీవు నమ్మకంగా ఉన్నావు. నేను మరియు నా సంఘం నిన్ను నమ్మనట్లు నేర్చుకోవడానికి సహాయంచేయి. మా తర్వాత మా పిల్లలు కూడ నిన్ను నమ్మడానికి సహాయం చేయి"

క్రింద ఇవ్వబడిన సంఖ్యలు ఆ చారిత్రాత్మక గ్రంథాలలో వ్రాయబడిన సంఘటనలు మెస్సయా జన్మించక ముందు ఎప్పుడు జరిగాయో సూచిస్తాయి. ప్రతి గ్రంథంలో నుండి ఒక ప్రాముఖ్యమైన వచనం చదవండి. నూతన నిబంధన ప్రతి చారిత్రాత్మక గ్రంథంతో ఏ విధంగా సంబంధం కలిగి ఉందో చూడండి.

**చారిత్రాత్మక గ్రంథాల కాలక్రమం**




**1406 – 1383 యెహోషువ :** కనాను దేశాన్ని స్వతంత్రించుకొనేలా ఇశ్రాయేలీయులను నడిపించాడు. యెహోషువ 1:7 చూడండి. వారు దేవునికి ఎప్పుడైతే సంపూర్ణంగా విధేయులయ్యారో అప్పుడే శత్రువులమీద విజయం సాధించారు. యెహోషువ 6:22–25లో వ్రాయబడిన రాహాబు కథ తిరిగి క్రొత్త నిబంధనలో ఏ విధంగా పేర్కొనబడిందో హెబ్రీ 11:9లో చూడండి.



**యెరికో గోడలు కూలనారంభించాయి యెహోషువ 6:15–20 చూడండి :**

**1386–1045 : న్యాయాధిపతులు :** ఇశ్రాయేలీయులు దేవునికి తిరుగుబాటు చేస్తూ జీవించిన 300 సంవత్సరాల కాలంలో వారికి న్యాయాధిపతులు నాయకత్వం వహించారు. వీరు స్థానిక నాయకులు మరియు ఇశ్రాయేలీయులను

విమోచించిన 'హీరోలు'. వారిని రక్షించిన అధిపతులు. న్యాయాధిపతులు 16:6 చూడండి. న్యాయాధిపతులు 14:5-6లో వ్రాయబడిన సమ్సోను ప్రస్తావన తిరిగి హెబ్రీ 11:33లో చూడండి.

**1100 రూతు :** ఇశ్రాయేలీయుల దేవునికి లోబడిన అన్యురాలు బోయజును వివాహం చేసుకొని రాజైన దావీదుకు, తద్వారా మెస్సయ్యా అయిన యేసుకు పూర్వీకురాలయ్యింది. రూతు 1:16 చూడండి. మత్తయి 1:5లో బోయజు మరియు రూతుల పేర్లు ప్రస్తావించబడడం చూస్తాం.

**1100-1010 : I సమూయేలు** ప్రవక్తయైన సమూయేలు నాయకత్వం రాజైన సౌలు పరిపాలన మరియు పతనం, మరియు దావీదు రాజుగా హెచ్చరించబడడం గూర్చి వివరిస్తుంది. I సమూయేలు 15:22 చూడండి. దేవుడు దావీదును గూర్చి I సమూయేలు 13:14లో పలికిన మాటలను అపొస్తలుల కార్యములు 13:22లో చూడండి.

**1010-970 : II సమూయేలు** గ్రంథం దావీదు మహారాజు సాధించిన అనేక విజయాలు, అతడు చేసిన పాపాలు, అతని అపజయాలు, రాజకీయ సమస్యలు మొదలైన వాటిని గూర్చి వివరిస్తుంది. II సమూ. 7:9 చూడండి. II సమూ. 7:8,14లో దేవుడు దావీదు సంతానానికి చేసిన వాగ్దానం క్రైస్తవులమైన మనకు ఏ విధంగా వర్తిస్తుందో 2 కొరింథి 6:18లో చూడండి.

**1011-970 : I దినవృత్తాంతములు** రాజైన దావీదు పరిపాలను వివరిస్తుంది. I దినవృ. 4:10 చూడండి. I దినవృ. 17:11, 13లో దావీదుకు చేయబడిన వాగ్దానం యేసుకు ఎలా అన్వయించబడుతుందో హెబ్రీ 1:5లో చూడండి.

**970-538 : II దినవృత్తాంతములు** సొలొమోను పట్టాభిషేకం మొదలుకొని ఇశ్రాయేలీయులను పరిపాలించిన వివిధ రాజుల వృత్తాంతాలను ఈ గ్రంథం వివరిస్తుంది. ఆ తర్వాత యూదా పతనం మరియు రాజైన కోరేషు 538వ సంవత్సరంలో తిరిగి యెరూషలేం దేవాలయాన్ని కట్టమని శాసనం జారీచేయడం వరకు దీనిలో అన్ని విషయాలున్నాయి. II దినవృ. 4:20, 21లోని మాటలను యేసు మత్తయి 23:35లో తిరిగి చెప్పడం గమనించండి.

**970-853 : I రాజులు** రాజైన సొలొమోను పరిపాలన, రాజ్యం రెండు భాగాలుగా విడిపోవడం, ఉత్తరాన ఇశ్రాయేలు రాజ్యం, దక్షిణాన యూదా రాజ్యం ఏర్పడడం, ప్రవక్తయైన ఏలియా పరిచర్య మొదలైన అంశాలు ఈ గ్రంథంలో ఉన్నాయి. I రాజులు 3:9 చూడండి, I రాజులు 19:10,14,18 వచనాలు రోమా 11:3&4లో తిరిగి పేర్కొనబడడం చూడండి.

**853-561 : II రాజులు** ప్రవక్తయైన ఎలీషా జీవితం, పరిచర్య, ఇశ్రాయేలు మరియు యూదా రాజ్యాలను పాలించిన మంచి రాజులు మరియు చెడ్డరాజుల పరిపాలనను గూర్చి ఈ గ్రంథంలో వ్రాయబడింది. I రాజులు 19:15 చూడండి. సుమారుగా 722వ సంవత్సరంలో ఇశ్రాయేలీయులు అష్షూరుకు మరియు సుమారుగా 561వ సంవత్సరంలో యూదులు బబులోనుకు కొనిపోబడ్డారు. ఎలీషాకు లోబడినప్పుడు స్వస్థత పొందిన సిరియా దేశస్థుని కథ II రాజులు 5:1-27లో వ్రాయబడింది. అతన్ని గూర్చి లూకా 4:27లో ప్రస్తావించబడింది.

**538-516 & 458-457 : ఎజ్రా** చెర నుండి బానిసత్వ నుండి యూదులు తిరిగి వస్తారన్న వాగ్దాన నెరవేర్పును ఈ గ్రంథం వివరిస్తుంది. జెరుబ్బాబెలుల నాయకత్వంలో మొదటి జట్టు, ఎజ్రా నాయకత్వంలో రెండవ జట్టు తిరిగి వస్తాయి. ఎజ్రా 3:11 చూడండి. అవిశ్వాసం వల్ల వచ్చే శిక్షను గూర్చి వివరించడానికి ఎజ్రా 9:7లోని మాటలను ఎలా ఉపయోగించారో లూకా 21:24లో చూడండి.

**483-473 : ఎస్తేరు :** బబులోను రాజు భార్యయైన ఎస్తేరు అనే యూదురాలు, యూదులు తమ శత్రువుల చేతిలో నాశనం కాకుండా వారిని కాపాడమని రాజుతో విజ్ఞాపన చేసింది. ఎస్తేరు 4:14 చూడండి. ఎస్తేరు 5:3, 6లోని మాటలను మూర్ఖుడైన హేరోదురాజు ఎలా ఉపయోగించాడో మత్తయి 6:23లో చూడండి.

**444-425 : నెహెమ్యా:** బబులోను రాజైన అహష్వరోషు ద్వారా యెరూషలేం గోడలను కట్టడానికి అనుమతి పొందిన యూదులు నెహెమ్యా నాయకత్వంలో తిరిగి రావడాన్ని ఈ గ్రంథం వివరిస్తుంది. నెహెమ్యా 8:10 చూడండి.

నెహెమ్యా 9:15లోని మాటలను యేసు తనకు తాను ఎలా అన్వయించుకొంటున్నాడో యోహాను 6:21లో చూడండి.

**2. మీ జతపని వారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకొండి :**

బైబిల్ గ్రంథంలోని వివిధ గ్రంథాల పేర్లు మరియు వాటిలోని ముఖ్యాంశాలను నేర్చుకోవడానికి మీ సభ్యులకు సహాయం చేయండి.

యెహోషువా, రూతు, గిద్యోను, సమ్సోను, దావీదు, సమూయేలు, ఏలియా, ఎలీషా మరియు నెహెమ్యా వంటి నాయకులను గూర్చి వివరంగా అధ్యయనం చేయండి. మీ సంఘ సభ్యులను దర్శించినప్పుడు వారికి ఆ విషయాలను వివరించండి.

**3. మీ జతపని వారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం రూపొందించుకొండి :**

2వ భాగంలో మీరు తయారు చేసుకొన్న కథలలో ఒకదాన్ని వివరించండి లేదా నాటికగా ప్రదర్శించండి.

వారు సిద్ధపరచుకొన్నవాటిని పిల్లలు ప్రదర్శించనియ్యండి.

రోగులకొరకు, క్రీస్తు అవసరము కలిగియున్న దగ్గరలోని ప్రజలకొరకు, మరియు సమాజము యొక్క నాయకుల కొరకు ప్రార్థించునట్లు ఇద్దరు లేక ముగ్గురుగా చిన్న గుంపులుగా ఏర్పడవలెను.

కలసి **కంఠస్థము చేయండి** యెహోషువా 1:7.

| "న్యాయాధిపతులు" గ్రంథం నుండి, న్యాయాధిపతుల కాలంలో జరిగిన సంఘటనలు మరియు ఆయా న్యాయాధిపతులు | సంవత్సరాలు |
|---|---|
| ఇశ్రాయేలీయులు, కూషన్రిషాతాయిము రాజును సేవించారు; 3:7–8 | 8 సం॥లు |
| ఒత్నీయేలు ఇశ్రాయేలీయులను రక్షించిన తర్వాత సమాధానంగా ఉన్న కాలం 3:7–11 | 40 సం॥లు |
| ఇశ్రాయేలీయులు మోయాబీయులను సేవించడం 3:12 | 18 సం॥లు |
| ఏహూదు ఇశ్రాయేలీయులను రక్షించిన తర్వాత సమాధానంగా ఉన్న కాలం 3:12–30 | 80 సం॥లు |
| షమ్గరు ఇశ్రాయేలీయులను ఫిలిష్తీయులనుండి విడిపించుట 3:31 | 1 సం॥ |
| ఇశ్రాయేలీయులు కనానుకు దాసులగుట 4:1–3 | 20 సం॥లు |
| దెబోరా, బారాకుల వల్ల విడుదలకల్గిన తర్వాత సమాధానంగా ఉన్న కాలం | 40 సం॥లు |
| ఇశ్రాయేలు రాజైన అబీమెలెకు 9:1–57 | 3 సం॥లు |
| తోలా పరిపాలన 10:1–2 | 23 సం॥లు |
| యాయీరు నాయకత్వం 10:8–12:7 | 22 సం॥లు |
| ఇశ్రాయేలీయులు అమ్మోనీయులకు మరియు ఫిలిష్తీయులకు దాసులగుట 10:8–10 | 18 సం॥లు |
| యెఫ్తా నాయకత్వం 10:8–12:7 | 6 సం॥లు |
| ఇబ్సాను నాయకత్వం 12:8–10 | 7 సం॥లు |
| ఏలోను నాయకత్వం 12:11–12 | 10 సం॥లు |
| అబ్దోను నాయకత్వం 12:13–15 | 8 సం॥లు |
| ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులను సేవించుట 13:1 | 40 సం॥లు |
| సమ్సోను నాయకత్వం 13:1–16:31 | 20 సం॥లు |

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net